నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
సోమవారం 29 ఏప్రిల్ 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# బాబు దశ నిర్ధేశం.. జోష్ లో నెల్లూరు దేశం..





**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )** ఎన్నికల వేళ తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతలకు దశ నిర్ధేశం చేయడం తో నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నేతలు మంచి జోష్ లో ఉన్నారు. నారా చంద్రబాబు నాయుడు ప్రజా గళం పర్యటన లో భాగంగా శనివారం, ఆదివారాలు నెల్లూరు లోనే ఉన్నారు. శనివారం రోజు జిల్లా లోని ఆత్మకూరు, బుచ్చిరెడ్డిపాళెం లో ఏర్పాటు చేసిన ప్రజా గళం సభలు భారీ సక్సెస్ కావడం తో చంద్రబాబు నాయుడు నేతలను అభినందించారు. రెండు సభలలో వేలాది మంది తరలి రావడం తో పాటు నేతలలో ఆత్మ సైర్ధం ను నింపినాయి. బుచ్చిరెడ్డి పాలెం లోని ఓ కల్యాణ మండపం లో శనివారం రాత్రి బస చేసిన నారా చంద్రబాబు నాయుడు అక్కడ జిల్లా కు చెందిన అభ్యర్థులు, నేతలతో సమావేశమైనారు. నియోజక వర్గాలలో పార్టీ బలా బలాలు పై చర్చించినట్లు తెలిసింది. ఎన్నికల సమయం లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి నేతలతో చర్చించినట్లు తెలిసింది. జగన్ మోహన్ రెడ్డి పాలన లో జరిగిన అవినీతి, అన్యాయాలను, పరిశ్రమలు పారిపోవడాన్ని గురించి ప్రజలకు పూర్తి స్థాయి లో తెలియజేయాలని నేతలకు చంద్రబాబు నాయుడు సూచించారు. తెలుగుదేశం పార్టీ ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజల చెంతకు చేర్చడం లో పూర్తి స్థాయి లో ద్రుష్టి సారించాలని కోరారు. ఆదివారం రోజు నెల్లూరు లో ముస్లిం ల ఆత్మీయ సమ్మేళనం లో సైతం చంద్రబాబు నాయుడు ముస్లిం, మైనారిటీ ల అనుమానాలను తొలగించారు. తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ లకు ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దుర్మార్గపు పాలన ను అంతమొందించేందుకే కూటమి గా ఏర్పడ్డామని మైనారిటీ ల రక్షణ విషయం లో తెలుగుదేశం పార్టీ కంకణం కట్టుకుందని తెలిపి వారిలో సైతం జోష్ పెంచారు. జగన్ మోహన్ రెడ్డి పాలన లో ముస్లిం లకు జరిగిన దౌర్జన్యాలు గురించి వివరించారు. అందరూ అండగా ఉండి జిల్లా లోని అన్నీ స్థానాలలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థులతో పాటు పార్లమెంట్ అభ్యర్థి కి అధిక మెజారిటీ తో గెలిచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనీ కోరారు.

**పాత, కొత్త కలిసి పనిచేయాలి......**

జిల్లా లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పై విసిగిపోయి తెలుగుదేశం పార్టీ లో చేరిన వారిని కలుపుకొని పోయి పని చేయాలని కోరారు. జిల్లా లో ఎన్నడూ లేనంత గా వేలాది సంఖ్యలో నేతలు వైస్సార్సీపీ నుంచి తెలుగుదేశం పార్టీ వైపు వలస బాట పట్టారు. దీంతో కొత్త గా వచ్చిన వారిని కలుపుకొని నియోజకవర్గాలు వారీగా నారా చంద్రబాబు నాయుడు మాట్లాడారు. పనితీరు ఆధారంగా నేతలకు పార్టీ లో సముచిత స్థానం కల్పిస్తామని, గట్టిగా పనిచేయాలని సూచించారు. అధినేత మాటలతో జోష్ నిండిన దేశం నేతలు తాము కష్ట పడి పనిచేసి జిల్లా లోని అన్నీ అసెంబ్లీ స్థానాలతో పాటు పార్లమెంట్ స్థానం లో ఉన్న తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని నారా చంద్రబాబు నాయుడు కి గట్టి హామీ ఇచ్చారు.

# నల్లపరెడ్డి కోటకు బీటలు

**-నల్లపరెడ్లకే జై కొట్టిన గ్రామం**

**-చేజారిన సాల్మాన్ పురం గ్రామం**

**-42సంవత్సరాలు అయినా లేని స్మశానం**

**-ఆకట్టుకున్న బాబు సూపర్ సిక్స్ పథకాలు.**

**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్).** **ఆ గ్రామం 42సంవత్సరాలుగా నల్లపరెడ్లకే జై కొట్టింది. నల్లపురెడ్లు కాంగ్రెస్ లో ఉంటే కాంగ్రెస్ కు, తెలుగుదేశం లో ఉంటే తెలుగుదేశం కు వైస్సార్సీపీ లోకి వెళ్ళితే వైస్సార్సీపీ పార్టీ కి గ్రామం మారుతూ వచ్చింది. సోమశిల జలాశయం కోసం తమ భూములు ఇల్లు లు త్యాగం చేసి పునరావాసం పేరుతో అక్కడ నుంచి 42సంవత్సరాల క్రితం వచ్చిన కడప జిల్లా వాసులు నిర్మించుకున్న గ్రామం అది. నల్లపరెడ్ల కోటగా ఉన్న ఆ గ్రామం ప్రస్తుతం వారి కోటకు బీటలు వేస్తూ తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతుండడం విశేషం.**

ఆ గ్రామం కోవూరు నియోజకవర్గం, బుచ్చిరెడ్డిపాళెం మండలం లోని సాలూమానుపురం గ్రామం.బుచ్చిరెడ్డి పాలెం మండలంలోని సాలూమానుపురం గ్రామం పూర్తి గా పునరావాస గ్రామం.42సంవత్సరాల క్రితం సోమశిల జలాశయం ముంపు వాసులు ఇక్కడకు వచ్చి గ్రామాన్ని నిర్మించుకొని వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. ప్రస్తుతం గ్రామ జనాభా1150మంది కాగా ఓటర్లు 655మంది ఉన్నారు.

**నల్లపరెడ్లకే జిందాబాద్.........**

సాలూమానుపురం గ్రామస్తులు తాము ఇక్కడకు వచ్చినప్పుడు తమ శాసన సభ్యులు గా ఉన్నా స్వర్గీయ నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి కి జై కొట్టారు. అప్పట్లో ఆయన కూడా కొత్తగా ఏర్పడిన గ్రామానికి విద్యుత్ స్తంబాలు, వీధి లైట్స్, మినీ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి సాలూమానుపురం ప్రజల మననలు చూరగోన్నారు. నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలుగుదేశం నుంచి కాంగ్రెస్ పార్టీ లో చేరడం తో అయన వెంట కాంగ్రెస్ లోకి వెళ్లారు. నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి మృతి తరువాత ఆయన కుమారుడు నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి కి



కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడం తో ఆయన కాంగ్రెస్ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీ లో చేరి ఆ పార్టీ అభ్యర్థి గా పోటీ చేసినప్పుడు కూడా గ్రామం మొత్తం ప్రసన్న కుమార్ రెడ్డి వెంట ఉండి మద్దతు తెలిపారు. తదనంతర పరిణామాలతో ప్రసన్న కుమార్ రెడ్డి వైస్సార్సీపీ పార్టీ లో చేరడం తో గ్రామం ఆయన వెంట నడిచింది. బై ఎన్నికల్లో గ్రామం నుంచి భారీ మెజారిటీ ఇచ్చారు.2014ఎన్నికల్లో ప్రసన్న కుమార్ రెడ్డి ఓటమి పాలైన సాలూమానుపురం గ్రామం లో మాత్రం ప్రసన్న కుమార్ రెడ్డి కి మంచి మెజారిటీ వచ్చింది.2019ఎన్నికల్లో సైతం ప్రసన్న కుమార్ రెడ్డి కి గ్రామం లో మంచి మెజారిటీ ని ఇచ్చింది. నల్లపరెడ్లకు గ్రామం ఏర్పడినప్పటి నుంచి మెజారిటీ ఇస్తున్న సాలూమానుపురం గ్రామం ప్రస్తుతం పూర్తి గా ఆయన పట్ల వ్యతిరేకత చూపుతుంది.

**చేజారుతున్న సాలూమానుపురం గ్రామం..........**

2024ఎన్నికల్లో నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నుంచి సాలూమానుపురం గ్రామం చేజారి పోయిందని చెబుతున్నారు. ఎన్నడూ లేని విధంగా బుచ్చిరెడ్డి పాలెం లో శనివారం జరిగిన ప్రజా గళం చంద్రబాబు సభ కు గ్రామం నుంచి భారీ సంఖ్యలో యువకులు బైక్ ర్యాలీ గా వెళ్లడం తో పాటు ఆటో లలో కూడా తరలి వెళ్లారు. దీన్ని గమనించిన ప్రజలు సాలుమానుపురం గ్రామం నల్లపరెడ్ల గుప్పిట్లో నుంచి బయట కు వచ్చిందని మండలం మొత్తం మీద చర్చనీయాంసంగా మారింది.

**స్మశానం కూడా లేదు...........**

42 ఏళ్ల క్రితం గ్రామం ఏర్పడితే ఇప్పటికీ కూడా గ్రామానికి స్మశానం లేదు.




గ్రామస్తులు ఎవ్వరైనా చనిపోతే రోడ్డు పక్కనే దహనసంస్కరణలు చేసుకోవాల్సిన దుస్థితి. దీని పై గ్రామం లోని ప్రభుత్వ భూమి లో స్మశానం ఏర్పాటు చేయాలంటూ గ్రామానికి చెందిన ఒక్కరు లోకాయుక్త లో పిటిషన్ వేశారు. దీంతో ప్రసన్న కుమార్ రెడ్డి స్మశానం కోసం 4లక్షలు రూపాయలు ఇచ్చారు. గ్రామానికి చెందిన వైస్సార్సీపీ ముఖ్య నేత స్మశానం కోసం మండలం లో లక్షల రూపాయలు చందాలు వసూలు చేశారు. ఈ డబ్బులు తో ఈ వైస్సార్సీపీ నేత స్థలం కొనుగోలు చేసి గ్రామం పేరుమీద కాకుండా తన స్వంత పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకోవడం వివాదాలకు దారి తీసింది. ప్రసన్న కుమార్ రెడ్డి సైతం ఈ నేత కు విలువ ఇస్తూ తమ గ్రామం అభివృద్ధి నీ అడ్డుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పార్టీ పదవులు వచ్చినా, పనులు వచ్చినా కూడా గ్రామస్తులతో చర్చించకుండా తన బంధువులకు ఇస్తున్నారని ప్రజలు ఈ వైస్సార్సీపీ ముఖ్య నేత మీద ఆగ్రహం తో ఉన్నారు

**యువతను ఆకట్టుకొన్న సూపర్ సిక్స్ పథకాలు..........**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గ్రామం లోని యువత ను ఆకట్టుకు న్నాయి. తమ భవిష్యత్ బంగారు బాటలో ఉండాలంటే చంద్రబాబు అధికారం లోకి రావాలని నమ్మడం తో యువత తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామం లోని వైస్సార్సీపీ నేత ఒంటెద్దు పోకడలకు ప్రసన్న కుమార్ రెడ్డి తందాన అంటున్నడం తో ప్రజలు అగ్రహాం తో ఉన్నారు. ఎప్పుడూ నల్లపరెడ్డి వెంట ఉన్నా గ్రామం లో ఆ కోటకు బీటలు తప్పవనే మాటలు ఎక్కువగా నే వినిపిస్తున్నాయి.

# నెల్లూరు నియోజకవర్గం

## కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి అపూర్వస్వాగతం పలికిన 30 & 31 డివిజన్ల ప్రజలు

**- చాణిక్యపురి, టైలర్స్ కాలనీ, చంద్రబాబు నగర్, వై.ఎస్.ఆర్. నగర్, శ్రామిక నగర్, కుమ్మరగుంట, వల్లూరమ్మ కాలనీ, శ్రీలంక కాలనీ, రామకోటయ్య నగర్ వీధులన్నీ పసుపుమాయం-**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** దుర్మార్గమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇంటికి పంపించాలని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 30, 31 డివిజన్లో ఆదివారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వరువాత 9 సార్లు కరెంటు చార్జీలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం వేశారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పెంచిన కరెంటు బిల్లులు తగ్గిస్తామన్నారు. ఉమ్మడి ప్రభుత్వం వస్తే వృద్ధులకు, వితంతువులకు 4000 పెన్షన్ అందిస్తారని, వచ్చే తెలుగుదేశం ప్రభుత్వంలో వాలంటీర్ల వ్యవస్థ ద్వారానే ఇంటింటికి పెన్షన్లు అందిస్తామన్నారు. ప్రస్తుతం వైసీపి ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, ఈ కష్టాలు పోవాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, ప్రజలకు అందుబాటులో లేని వ్యక్తులకు ఓటు వేయవద్దని, నిత్యం మీ కోసం అందుబాటులో ఉండే తనను దీవించాలని ప్రజలను కోరారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ., ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉందన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రత్యేకించి మహిళలకు ఎంతో మేలు జరగనుందని, వచ్చే నెల 13వ తేదీ జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తమను గెలిపించాలని ప్రజలను కోరారు.

## దళితులకు, బడుగుబలహీన వర్గాల వారికి వైసీపీ ప్రభుత్వంలో అన్యాయం

## -టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి



**నెల్లూరు (మేజర్ న్యూస్)**నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 13వ డివిజన్లోని పలు ప్రాంతాల్లో నేడు టీడీపీ నేత కేతంరెడ్డి వినోద్ రెడ్డి టీడీపీ జనసేన బీజేపీ కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పొంగూరు నారాయణ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేతంరెడ్డి వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్నారని, వారంతా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి లభించే వరకు నిరుద్యోగ భృతి అందజేస్తారని అన్నారు. ప్రజలందరూ నెల్లూరు ఎంపీగా వీపీఆర్ని, నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా నారాయణని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు మోసపు మాటలను ప్రజలు నమ్మవద్దు

**- ప్రజలకిచ్చిన ప్రతి మాటను జవాబుదారితనంగా నెరవేర్చిన సీయం జగన్- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** ప్రజలకు ఇచ్చిన మాటను ఏనాడు నిలబెట్టుకోలేని చంద్రబాబు నాయుడు మోసపు మాటలను ప్రజలు నమ్మవద్దని నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 41వ డివిజన్లో ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదివారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తూ చా తప్పకుండా నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి భారతదేశంలో ఎవరైనా ఉన్నారంటే అది వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం ప్రజలకు ఇస్తున్న అన్ని సంక్షేమ పథకాలను కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత ప్రయోజనం చేకూరేలా వాటి విలువను పెంచి అర్హులైన అందరికీ పథకాల ప్రయోజనాన్ని చేకూర్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ( ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర వైసిపి సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, స్థానిక 41వ డివిజన్ కార్పొరేటర్ కువాకల్లు విజయలక్ష్మి, కవాకొల్లు బాబ్జి, వైఎస్ఆర్సిపి నాయకులు అద్దంకి కృష్ణ, బి ప్రదీప్ రెడ్డి, వేలూరు గోపి, కార్పొరేటర్లు యాకశిర వాసంతి తాళ్లూరు అవినాష్, పార్టీ సీనియర్ నాయకులు సిహెచ్ హరిబాబు యాదవ్, స్వర్ణ వెంకయ్య, కో ఆప్షన్ సభ్యురాలు సయ్యద్ మోబీనా 41 వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నెల్లూరు గాంధీనగర్లో హోరెత్తిన కోటంరెడ్డి ప్రచారం

**- మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ నాపై ఇలానే ఉండాలి**

**- మీ ఇంటి ఆడబిడ్డలుగా నా భార్య, నా ఇద్దరు కుమార్తెలు మీ ఇంటింటికి వచ్చారు.**

**- - మీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నా**



**నెల్లూరు (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 29 డివిజన్ మహాత్మా గాంధీ నగర్ లో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ నగర్ లో భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయనస్థానిక ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఏప్రిల్, మే, జూన్ పెన్షన్ కు 1000 రూపాయలు కలిపి జులై నెలలో మొత్తం 7000 రూపాయలు పెన్షన్ ను చంద్రబాబు నాయుడు అందిస్తారని ప్రకటించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే పరిశ్రమలు వస్తాయని, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగులు భర్తీ చేస్తారని, ఉద్యోగం వచ్చేంతవరకు 3 వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తారనారు. మన బిడ్డల భవిష్యత్తు బాగుండాలంటే ప్రపంచ నగరాలతో పోటీపడేవిధంగా అద్భుత రాజదాని కావాలంటే మళ్ళీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావలసిన అవసరం ఉందన్నారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ రాజా నాయుడు, ఇరిగేషన్ డెవలప్మెంట్ మాజీ డైరెక్టర్ మమతారెడ్డి, స్థానిక టిడిపి ఇన్చార్జి గుద్దేటి చెంచయ్య, కనపర్తి గంగాధర్ , అస్లాం, జిలాని, బిజెపి నేత మొగరాల సురేష్ తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కో ఆర్డినేటర్ లు నియమకం- వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.

**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు సిటీ నియోజక వర్గ పరిధిలో పార్టీ నాయకులను డివిజనలకు ఎన్నికల కోఆర్డినేటర్లుగా నియామకం చేయడం జరిగిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల నిర్వహణకు సంబంధిత డివిజన్ నాయకులతో కలిసి పనిచేయుటకు ముక్కాల ద్వారక నాథ్, ఆనం జయ కుమార్ రెడ్డి, మన్ క్రాంత్ రెడ్డి, సన్నపురెడ్డి పెంచల్ రెడ్డి, మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, కిన్నెర ప్రసాద్, కొణిదల సుధీర్ లను నియమించడం జరిగిందని తెలిపారు. వైయస్సార్సీపీకి మంచి మెజార్టీ వచ్చేలా సంబంధిత డివిజన్ నాయకులు, కోఆర్డినేటర్లుగా కలిసి పనిచేసుకొనేల ప్రణాళిక చేయడమైందని పేర్కొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## పొలం అమ్మి బుకాయిస్తున్నారు

**- సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయండి: బాధితుడు పెద్ది శెట్టి వెంకట కిరణ్ కుమార్**



**నెల్లూరు ప్రెస్ క్లబ్ మేజర్ న్యూస్** ఆదివారం నెల్లూరు జర్నలిస్ట్ భవన్ నందు పెద్ది శెట్టి వెంకట కిరణ్ కుమార్ తనకు పొలం అమ్మిన వ్యక్తి తనపై కక్ష కట్టి బెదిరింపులకు పాల్పడుతున్నారని, సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాపూరు లోని పంగిలి గ్రామంలో పేరం శ్రీనివాస్ రెడ్డి 33 ఎకరాల పొలాన్ని ఒక మధ్యవర్తి ద్వారా తొలి విడతగా పొలాన్ని 16 లక్షల 60 వేల రూపాయలు రిజెక్ట్ చేయించుకోవడం జరిగిందన, మరల కొడుకు పేరు మీద ఉన్న పొలాన్ని అమ్ముతానని 17 లక్షలు అడ్వాన్స్ తీసుకోవడం జరిగిందన్నారు. తను కొనుగోలు చేసిన భూమిలోని జామాయిల్ చెట్లను పేరం శ్రీనివాస్ రెడ్డి కొట్టించి అక్రమంగా తరలిస్తున్నారు అని తెలిసి ప్రశ్నించగా తనపై తప్పుడు కేసులు బనాయిస్తున్నారని, చంపుతానని బెదిరిస్తున్నారని తెలిపారు. ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేసి రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంధువులు పాల్గొన్నారు.

## వైఎస్సార్సీపీలోకి 200 మంది టీడీపీ, జనసేన కార్యకర్తలు చేరిక



**నెల్లూరు, (మేజర్ న్యూస్)** 50, 51వ డివిజన్ల నుంచి టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన 200 మంది యువకులు ఆదివారంరామ్మూర్తినగర్ లోని విజయసాయి రెడ్డి క్యాంపు కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైఎస్సార్సీపీ 51వ డివిజన్ఇన్చార్చ్ కాయల సురేష్, పార్టీ జిల్లా కార్యదర్శి సీహెచ్ కిషన్ ఆధ్వర్యంలో నెల్లూరు పార్టీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి, పార్టీ జిల్లాఅధ్యక్షుడు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పార్టీ సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి ఖలీల్ అహ్మద్ సమక్షంలో యువత పార్టీలో చేరారు. ఈ మేరకువారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. యువత పార్టీలోకి పెద్ద చేరడం సంతోషంగా ఉందని, పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల కోసం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోసం కష్టపడి పనిచేయాలని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి గుర్తింపుఉంటుందని అన్నారు.

## నెల్లూరు అభివృద్ధికి వైఎస్సార్సీపీని గెలిపించండి ఇంటింటా ప్రచారంలో వైఎస్సార్సీపీ యువనేత నేహారెడ్డి



**నెల్లూరు, (మేజర్ న్యూస్)**నెల్లూరు అభివృద్ధి కోసం వైఎస్సార్సీపీని గెలిపించాలని వైఎస్సార్సీపీ యువనేత, పార్టీ నెల్లూరు లోక్ సభ అభ్యర్థి విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కోరారు. ఈ మేరకు నగరంలోని 9 వ డివిజన్ లో తన తల్లి సునంద రెడ్డి, పార్టీ డివిజన్ ఇన్చార్జ్ వంగాల శ్రీనివాసులు రెడ్డి, పార్టీ స్థానిక నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమం కోసం జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. ప్రచారంలో పార్టీ స్థానిక నేతలు బల్లారి అనిల్ కుమార్, సాదా బాబి (సురేష్), కొట్లపూడి వెంకటేశ్వరులు, తిప్పిరెడ్డి జానకిరామిరెడ్డి, కొండారు బాలాజీ, తంగుపల్లి క్రిష్ణయ్య, ఆర్.సీ మణి, పార్టీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, పార్టీ మహిళా నేతలు కర్తం జ్యోతి, మాధవి వర్మ, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## 9వ డివిజన్ లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**నెల్లూరు నగరంలోని 9వ డివిజన్ నజీరుతోట, తదితర ప్రాంతాలలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్అహ్మద్ ఇంటింటికి వెళ్ళి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ఇంచార్జి వంగాల శ్రీనివాసులు రెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకనాథ్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## నేటినుండి వేసవి విజ్ఞాన శిబిరాలు



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–**సోమవారం నుండి జూన్ 7 వరకు పాఠశాల పిల్లలతో వేసవి విజ్ఞాన, వినోద శిబిరాలు గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు బుచ్చిరెడ్డిపాలెం శాఖా గ్రంధాలయ అధికారిణి కే. మంజులత తెలిపారు. వేసవి విజ్ఞాన శిబిరంలో ఏర్పాటు చేసే కార్యక్రమాల గురించి ఆమె ఆదివారం మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలకు కథలు చెప్పటం, చిత్రలేఖనం, ఆటలు, పాటలు, వుయ్ లవ్ రీడింగ్, పుస్తక పఠనం, సమీక్షలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, గ్రంథపాఠకులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే నా లక్ష్యం.

### - కోవూరు స్వతంత్ర అభ్యర్థి కొండా వెంకయ్య.



**విడవలూరు మేజర్ న్యూస్.**విడవలూరు మండలం వావిళ్ళ గ్రామంలో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న కొండా వెంకయ్య కార్యకర్తలతో ఆదివారం పర్యటించారు. సందర్భంగా వావిళ్ళ గ్రామంలో ప్రధాన సమస్యగా ఉన్న వావిళ్ళ చెరువు మరమ్మత్తులు, దాని అక్రమన గురించి మీడియా సమావేశం నిర్వహించారు. ఆ చెరువు నుండి వందలాది ఎకరాల సాగు భూమి పంటలకు ప్రధాన కేంద్రమైన వావిళ్ళ చెరువు ఈరోజు ఆక్రమణలకు గురై రైతులకు తీవ్ర నష్టం వాటివెళ్ళిందని పొలాల్లోకి వెళ్ళవలసిన నీరు ఈ అక్రమార్కుల వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఈసారిప్రజలు నన్ను ఆదరించి గెలిపిస్తే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని కోవూరు నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి కొండా వెంకయ్య తెలియజేశారు. ఇదేవిధంగా నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాల్లో ఇలాంటి సమస్యలు చాలానే ఉన్నాయని వీటికి పరిష్కార మార్గం చూపడమే తన లక్ష్యమని వెంకయ్య అన్నారు. కాకుండా తాగునీరు మరియు రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించే విధంగా తాను కృషి చేస్తానని హామీ ఇచ్చారు ముఖ్యంగా డెల్టా ప్రాంతమైన కోవూరు నియోజకవర్గంలో గతంలో టిడిపి వైసిపి ఎమ్మెల్యేలు రైతులకు ఏమి చేసింది లేదని రైతుల పక్షాన పోరాడి ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో వందలాది మంది యువత స్వచ్ఛందంగా పాల్గొని మా పూర్తి మద్దతు స్వతంత్ర అభ్యర్థి వెంకయ్యకి ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీపతి రాము, నవీన్ ,సూర్య, హరి, అశోక్, దేవా, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో సత్తా చాటిన వివేకానంద పూర్వ విద్యార్థిని



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** కొద్దిరోజుల క్రితం విడుదలైన జేఈఈ మెయిన్స్ 2024లో బుచ్చిరెడ్డిపాలెం లోని వివేకానంద హై స్కూల్లో చదివిన ఎండి ఆర్షియా ఆల్ ఇండియా 1232 ర్యాంకు సాధించింది. ఆదివారం వివేకానంద హైస్కూల్లో రెస్పాండెంట్ ఆమెను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. తమ పాఠశాలలో ఎల్కేజీ నుండి టెన్త్ క్లాస్ వరకు విద్యను అభ్యసించడమే కాకుండా అనంతరం తమ సూచనలు పాటిస్తూ ఐఐటి ఫౌండేషన్ కోర్సును ఆరు నుండి పదవ తరగతి వరకు తర్ఫీదు పొందింది అన్నారు. ఆలిండియా స్థాయిలో మంచి ర్యాంకు సాధించిన ఆమెను సన్మానించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# ఆరోగ్యశ్రీని నాశనం చేసిన వ్యక్తి జగన్.



### - కోవూరు కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి.

**విడవలూరు మేజర్ న్యూస్.** దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు చిరస్మరణీయంగా నిలిచిపోయిన ఆరోగ్యశ్రీ పథకాన్ని నాశనం చేసిన ఘనుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కోవూరు కాంగ్రెస్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో ఆరోపించాడు మండలంలోని అలగానిపాడు గ్రామంలో ఆదివారం సిపిఎం నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి కొడుకుని అని చెప్పి ఒక అవకాశం కోరిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి సర్వనాశనం చేసి అప్పుల ఊబిలో కూరుకుపోయే విధంగా చేశాడని విమర్శించారు. సంక్షేమ పాలనని చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి కోవూరు నియోజకవర్గంలో అన్ని మండలాల్లో అర్హత కలిగి ఇంకా పెన్షన్లు రాకుండా సచివాలయాల చుట్టూ దాదాపు 8970 మంది తిరుగుతూనే ఉన్నారని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి రాష్ట్రంలో రాజశేఖర్ రెడ్డి కుమార్తె షర్మిలమ్మ కంకణం కట్టుకున్నారని ఆమె అడుగుజాడల్లో కాంగ్రెస్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు ముఖ్యంగా టిడిపి వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రజలకు చేసింది ఏమీ లేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధితో పాటు సంక్షేమ పాలన అందిస్తామన్నారు తొలుత దేశంలో సంక్షేమ పథకాలు అమలు చేయడం కాంగ్రెస్తోనే సాధ్యమైందని గుర్తు చేశారు ఇందులో భాగంగానే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని తీసుకువచ్చి బడుగు బలహీన వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ దేనిని తెలిపారు సార్లుగా ఎమ్మెల్యేగా గెలిచిన నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి నియోజకవర్గానికి చేసింది ఏమి లేదని ఆరోపించారు ముఖ్యంగా అలగానిపాడు గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతారని చెప్పిన ప్రసన్న కుమార్ రెడ్డి ఆ మాటలు నీటి మూటలు గానే మిగిలాయని విమర్శించాడు పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శనీయంగా జీవించాడని ఆయనను ఆదర్శంగా తీసుకొని ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గుర్తు చేశారు పుచ్చలపల్లి సుందరయ్య వంటి మహనీయులు గ్రామ అభివృద్ధికి రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని వారికి సంతానం ఉంటే ప్రజా జీవితాన్ని కొనసాగించలేనన్న ఆలోచనతో పిల్లలను కూడా ప్రజా జీవితానికి అంకితమైన మహోన్నత వ్యక్తి సుందరయ్య అని గుర్తు చేశారు అనంతరం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుళ్లూరు గోపాల్ కాంగ్రెస్ నాయకులు యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతి రెడ్డిని విమర్శించేస్థాయి ప్రసన్నకు లేదు



**బుచ్చిరెడ్డిపాలెం,మేజర్ న్యూస్.** వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని విమర్శించే స్థాయి వైఎస్ఆర్సిపి కోవు నియోజకవర్గ అభ్యర్థి ప్రసన్న కుమార్ రెడ్డికి లేదని తెలుగుదేశం ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణ్ అన్నారు . ఆదివారం బుచ్చిరెడ్డిపాలెం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాలకు పైగా శాసన సభ్యుడిగా ఉండి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు ఏం చేశావని అన్నారు. ఏమి అభివృద్ధి జరిగిందని నియోజకవర్గంలో ఇసుక అమ్ముకొని కోట్ల రూపాయలు సంపాదించుకున్నామని తెలిపారు. ఇసుక దాహానికి పెన్నా నది ప్రవాహం వచ్చినప్పుడు కొన్ని గ్రామాలు బలై పోయాయని నియోజకవర్గంలోని కోవూరు దామరమడుగు జొన్నవాడ పెనుబల్లి మినగల్లు గ్రామాలు పెన్నా నది ప్రవాహంలో కొట్టుమిట్టాడై అన్నారు. ఈ పరిస్థితి కరకట్టలు ధ్వంసం చేసినందువల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డ పరిస్థితి వచ్చిందన్నారు. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక నియంత మారి నీ చుట్టుపక్కల ఉన్న వారిని బెదిరించుకొని తెచ్చుకోవడం తప్ప నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా సాధించింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాళ్ల చెల్లెల్ని అవమానిస్తే నీవు కోవూరు నియోజకవర్గంలో వరుసకు చెల్లెలు అయిన వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిని అవమానించడం ఇదేనా నీ సంస్కారం అన్నారు. గత ఎన్నికలలో ప్రశాంత్ రెడ్డి కాళ్ళ మీద పడి వేమిరెడ్డి దగ్గర డబ్బులు తీసుకుని వెళ్లి ఎన్నికలు డబ్బులు పంచుకొని ఈరోజు ప్రశాంతి రెడ్డిని విమర్శించడం చాలా హాస్యాస్పదంగా ఉందన్నారు. బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ అయిన తర్వాత నీ స్థాయికి తగ్గట్లుగా ఎన్ని నిధులు తెచ్చావు అన్నారు. ఎన్ని సబ్ ప్లాన్లు కింద నిధులు తెచ్చావు, ఎన్ని కాలనీలు అభివృద్ధి చేశావని కళ్యాణ్ ప్రశ్నించారు. కోవూరు ప్రజలు చైతన్యవంతులని నిన్ను ఇంటికి పంపేందుకు సిద్ధంగా ఉన్నారని ప్రశాంత్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల కష్టాలు తెలివన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. నియోజకవర్గంలో ఏదన్న సాధించావంటే ఇసుక అమ్ముకొని వందల కోట్లు జమ చేసుకున్నావని ప్రతి ఎన్నికలకు ఎవరిని ఒకరిని అడ్డం పెట్టుకొని వాళ్ల దగ్గర డబ్బులు తీసుకొని కోట్లు వెనక వేసుకోవడం తప్ప సాధించింది ఏమీలేదని అన్నారు. ఇంకోసారి ప్రశాంత్ రెడ్డి నీ విమర్శిస్తే ప్రజలే బుద్ధి చెప్తారని ఇకనైనా నీ శేష జీవితం ప్రశాంతంగా ఉండాలని బుద్ధిగా బ్రతకాలని ఇంకోసారి ప్రశాంత్ రెడ్డి ని, దినేష్ రెడ్డిని, విమర్శిస్తే ఒప్పుకునే పరిస్థితి లేదన్నారు. నియోజకవర్గంలో ప్రశాంత్ రెడ్డి లక్ష మెజార్టీతో గెలవబోతున్నారని తెలిపారు. మరొకసారి బ్యాడ్ క్యారెక్టర్ ఉన్న మనుషులతో మాట్లాడితే కోవూరు నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కృష్ణ మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్ధి టిడిపి కూటమితోనే సాధ్యం

**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–** సైకిల్ గుర్తుకు ఓటేద్దాం, రాష్ట్రాన్ని కాపాడుదాం, సంక్షేమ అభివృద్ధి కూటమితోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని 16వ వార్డు, 18 వ వార్డు, 19 వ వార్డు, రెండవ వార్డ్ లో తదితర ప్రాంతాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే ఎన్నికలలో టిడిపి, బిజెపి, జనసేన, ఓటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి మీ అమూల్యమైన ఓట్లు సైకిల్ గుర్తుపై వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలను ఓటర్లను కలుపుకొని ముందుకెళ్తున్నానని టిడిపి ప్రభుత్వం అధికారం చేపడితే రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పథంలో నడుస్తారని చెప్పారు. విచ్చలవిడిగా గ్రామంలో గ్రావెల్ ఎత్తివేసారని దీనివలన వవ్వేరులు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని ఆమె తెలిపారు . అధిక ఓవర్ లోడులతో గ్రావెల్ తరలించడం వలన రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ వాళ్లకు ఒక ఇల్లు గాని ఒక పని గానీ జరగలేదన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఇచ్చిన ఇల్లు సగంలో ఆపేసి ఉన్నాయని వాళ్లకి అభివృద్ధి జరగలేదన్నారు. గ్రామానికి స్మశానానికి వెళ్లడానికి దారి లేదని ప్రహరీ నిర్మించాలని ఈ సమస్యలన్నీ తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తెలిపారు.



గ్రామంలో అభివృద్ధి జరగలేదని తెలిపారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఈ రోడ్ షోలో ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, సుర శ్రీనివాసులు రెడ్డి, నెల్లూరు ప్రభాకర్ రెడ్డి, పుట్ట ధనలక్ష్మి, అందే ప్రత్యూష, సుమలత, ఎస్ శ్రవణ్ కుమార్, భువనేశ్వరం మురళీకృష్ణ, కత్తి మహేష్, శివకుమార్, మురళి, వెంకటేశ్వర్లు, కడివేటి హరి రెడ్డి, ఇప్పకొండ సుధాకర్ రెడ్డి, జూగుంట పురుషోత్తం, జోగుంట కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# సంగం పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తా.

### ఉదయపు నడకతో ప్రజలను

### పలకరించిన మేకపాటి విక్రమ్ రెడ్డి.



**సంగం (మేజర్ న్యూస్ )**ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదివారం మండల కేంద్రమైన సంగంలో ఉదయపు నడక (మార్నింగ్ వాక్) చేస్తూ ప్రజలతో ముచ్చటించారు. నంగం బస్టాండ్ సెంటర్ నుంచి హరిజనవాడ, కొత్తూరు తదితర ప్రాంతాల్లో ప్రజలను పలకరిస్తూ ఎమ్మెల్యే మేకపాటి సాగారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలను అప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే మేకపాటి నంగం పట్టణం అభివృద్ధి గురించి, రానున్న రోజుల్లో చేయనున్న వర్యాకాభివృద్ధి గురించి వారితో చర్చించారు. త్రివేణి సంగమం ఒడ్డున సంగమేశ్వరస్వామి ఆలయం, ఎంజీఆర్ సంగం బ్యారేజ్ తదితర ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రణాళికలను సిద్ధం చేసుకుని ఉన్నామని, ముఖ్యంగా బ్యారేజ్ వద్ద ఘాట్ నిర్మాణం, కనెక్టింగ్ రోడ్డు తదితర నిర్మాణాలు చేపట్టడం ద్వారా ఆటు నెల్లూరుకు, ఇటు ఆత్మకూరకు మధ్యలో ఉన్న సంగం ప్రాంతం అభివృద్ధి చెందుతుందని వివరించారు. త్వరలోనే ఆత్మకూరు డెవలప్మెంట్ ఫోరం ద్వారా పట్టణ కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం సైతం పూర్తి చేయనున్నామని అన్నారు. కొత్తూరు సమీపంలోనే ఓ చిన్న దుకాణంలో అల్పాహారం చేసిన ఎమ్మెల్యే దుకాణదారురాలితో మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా, నూతనంగా విడుదల చేసిన మెనిఫెస్టోతో మరింత సంక్షేమం అందనుందని వివరించారు. చేనేత మగ్గాలు నేస్తున్న నేతన్నల వద్దకు వెళ్లి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కంటే అధికంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేతన్నలకు సంక్షేమాన్ని అందిస్తారని, మీ కుటుంబాలు ఆనందంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆనంతరం పార్టీ నాయకులు, తన వెంట వచ్చిన అభిమానులతో కలసి తేనీటిని సేవించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## "ఆనం" విజయం -ఆత్మకూరు సర్వతోముఖాభివృద్ధికి సోఫానం

**-గత అభివృద్ధే నాన్నను గెలిపిస్తుంది -ఆదరించాలి సేవకు అవకాశమివ్వాలి**

**- ఇంటింటా ఆనం కైవల్యారెడ్డి ప్రచారం-విశేషప్రజాస్పందన**



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని అందరూ ఆదరించి ఆశీర్వదించి ఓట్లేసి విజయం చేకూరిస్తే ఈనియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి, ప్రధాన పెండింగ్ సమస్యల పరిష్కారం సాధ్యమని రామనారాయణరెడ్డి కుమార్తె, తెలుగుదేశం నాయకురాలు ఆనం లీలాకైవల్యారెడ్డి పేర్కొన్నారు. ఆమె మహిళలతో నిర్వహించిన ఈప్రచారానికి ప్రజలనుండి విశేషస్పందన లభించింది. సాయంత్రం మాజీ ఉపమండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనయ్య ఆధ్వర్యంలో ఆమె 5వవార్డుపరిధిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కైవల్యారెడ్డి మాట్లాడుతూ గతంలో ఆత్మకూరు ఎమ్మెల్యేగా, రాష్ట్ర మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన తనతండ్రి రామనారాయణరెడ్డి అనూహ్యంగా వేలాదికోట్ల రూపాయలతో అనేకానేక అభివృద్ధి పనులు చేశారని, అనేక విద్యవైద్య,పాలనాపరమైన సంస్థలను, అనేక భవనాలు, రోడ్లు, వంతెనలు సాధించారని, ఆయన చేసిన అభివృద్ధి గుర్తించిన ప్రజలు తప్పకుండా నాన్నను గెలిపిస్తారని ఆమె పేర్కొన్నారు. . ఈకార్యక్రమంలో తెలుగుమహిళ రాష్ట్ర కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి,మాజీ కౌన్సిలర్లు దోర్నాదుల సురేష్‌బాబు, గౌరిపర్తి నాగభూషణమ్మ, తెలుగుమహిళా నాయకులు వడ్లమూడి వజ్రమ్మ, సునీత, కోటేశ్వరమ్మ, టిడిపి నాయకులు తోటసుబ్బారావు, భీమవరపు మోహన్,కొప్పోలు చిన్నపురెడ్డి,కొండ్రెడ్డి రమణారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుకు ఘనస్వాగతం పలికిన నాయకులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో ప్రజాగళంకార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు టిడిపి, బిజెపి,జనసేన నాయకులు ఘనంగా స్వాగతించారు. మాజీమంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం ఆర్గనైజింగ్ కార్యదర్శి గూటూరు మురళీకన్నబాబు, నియోజకవర్గ తెలుగుదేశం నాయకుడు కిలారి సుబ్రహ్మణ్యంనాయుడు, నియోజకవర్గ బిజెపి కన్వీనర్ కంది మల్లికార్జునరెడ్డి, జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు నలిశెట్టి శ్రీధర్ తదితరులు హెలిపాడ్ వద్ద చంద్రబాబునాయుడుకు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. వేదిక వద్ద ఆనం ఆధ్వర్యంలో నాయకులు పుట్టంబ్రహ్మానందరెడ్డి, కొమ్మి లక్ష్మయ్యనాయుడు,మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. జనాలు అత్యధికంగా పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు ప్రసంగం టిడిపి శ్రేణుల్లో ఉత్తేజం కల్పించిందని సర్వత్రా అభిప్రాయపడ్డారు.

### వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని నిర్వహించనున్నట్లు భాండాగారి డి.నారాయణ రావు తెలిపారు. సోమవారం నుండి శుక్రవారం వరకు ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు శిబిరం ఉంటుందని తెలిపారు. విచ్చేసిన విద్యార్థులకు చిన్నారులకు నీతి కథలు, డ్రాయింగ్, సులభతర గణిత బోధన, పుస్తక సమీక్ష, స్పోకెన్ ఇంగ్లీష్ తదితర అంశాలపై శిక్షణ ఉంటుందని అన్నారు.

### టిడిపిలోకి చేరిన సోమశిల వైసిపి కార్యకర్తలు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగరం మండలం సోమశిల గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు ఆదివారం ఆనం సమక్షంలో, మెట్టుకూరు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టిడిపిలోకి చేరారు. నెల్లూరులోని ఆనం స్వగృహంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. బత్తల నరేష్ యాదవ్, ఆవుల శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాసులు, పోతల పురుషోత్తం, మరియు 10 కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలను ఆనం పార్టీ కండువా వేసి టిడిపి లోకి సాదరంగా ఆహ్వానించారు.

## నేను చేసిన పాపం ఏంటి..!

**- చెప్పుడు మాటలు విని నన్ను గెంటేయటం ఏంటి**

**- నా ఆస్తులను దోచుకోవడం అన్యాయం**

**- బ్రాహ్మణపల్లి ప్రచారంలో ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి సూటి ప్రశ్న**



**మర్రిపాడు మేజర్ న్యూస్:** మేకపాటి కుటుంబంలో పుట్టిన తాను చేసిన పాపం ఏమిటని ఉదయగిరి శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. తన సోదరుడైన మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి చెప్పుడు మాటలు విని తనని దూరం పెట్టడం అన్యాయంగా ఉందని ఎద్దేవా చేశారు. దీంతోపాటుగా తన ఆస్తులు కూడా లోపర్చుకొని ఎదుగుతున్నారని ఆరోపించారు. టిడిపి ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆదివారం స్వగ్రామమైన బ్రాహ్మణపల్లిలో ఆయన పాల్గొని తన ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తను నమ్ముకున్న వ్యక్తి శాంతకుమారిని అన్యాయంగా దూషించడం దారుణం అన్నారు. . ఈ కార్యక్రమంలో నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆత్మకూరు అభ్యర్థి ఆనం రామనారెడ్డి పొట్టం బ్రహ్మానందరెడ్డి ఆరికట్ల నాయుడు పొట్టం శ్రీనివాసులురెడ్డి కోనంకి శ్రీనివాసులు నాయుడు టైగర్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### టిడిపిలో చేరిన సంఘం బిట్ 3 ఎంపీటీసీ



**సంఘం మేజర్ న్యూస్** మండల కేంద్రమైన సంఘం బిట్ 3 ఎంపీటీసీ బండి సురేఖ భర్త మోహన్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు టిడిపి ఆత్మకూరు నియోజకవర్గం అభ్యర్థి వద్దకు ఆ పార్టీ నేత కోర్టు కరుణాకర్ రెడ్డి బండి మోహన్ తీసుకెళ్లి టిడిపిలో చేర్పించారు మోహన్ కు రామనారాయణ రెడ్డి పార్టీ కండువా కప్పి టిడిపి లోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి నాయుడు ఆనం ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఆత్మకూరు నియోజకవర్గం

### "ఆనం"కు ఓటేస్తేనే అభివృద్ధి సాధ్యం-ఆనం రంగమయూర్‌రెడ్డి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు నియోజకవర్గ సర్వతోముఖాభి వృద్ధి మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డికే సాధ్యమని ఆనంకుటుంబానికిచెందిన నెల్లూరు మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం పట్టణంలోని 10వవార్డుపరిధిలో అనప్పి ప్రాంతాల్లో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పట్టణంలోని ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందరికీ కరపత్రాలు అందజేస్తూ టిడిపి ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, ఎమ్మెల్యే అభ్యర్థి, తమ పినతండ్రి ఆనం రామనారాయణరెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని రంగమయూర్‌రెడ్డి కోరారు. ఈకార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ షేక్ సర్దార్, కౌన్సిలర్ గంధళ్ళ వేణు, మాజీ ఉపమండలాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనయ్య, టిడిపి నాయకులు గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, తోడేటి వెంకటయ్య, చెవుల వెంగయ్య, గోరీ షబ్బీర్, పాలేటి శేషారెడ్డి, బొగ్గవరపు శ్రీకాంత్‌నారాయణ, పలువురు టిడిపి నాయకులు, , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### . ఆనం సమక్షంలో టిడిపిలో చేరిన బట్టేపాడు

### సర్పంచ్ -తూమాటి రంగప్రవేశం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలంలోని పలువురు నాయకుల స్వగ్రామమైన బట్టేపాడులో ఆగ్రామ సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య, ఇంకా పలువురు ఆదివారం ఆగ్రామ టిడిపి ఎంపిటిసి మెంబర్ తూమాటి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో వైసిపినివీడి మాజీ మంత్రి, నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. మర్రిపాడు మండలం నాగరాజుపాడులో ఆనం సమక్షంలో సర్పంచ్ చెరుకూరు చినచెంచయ్య, గ్రామానికి చెందిన చెరుకూరు వెంకటస్వామి, కటారి హజరత్తయ్య, సుబ్బారావు, నాగేశ్వరరావు, రెడ్డిపోగు పెంచలయ్యలు వైసిపికి గుడ్‌బైకొట్టి శశిధర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశంలో చేరారు. ఈగ్రామం వైసిపికి చెందిన మాజీ జెడ్పి చైర్మెన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ వైస్‌చైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలర్ కోడూరు కౌసల్యమ్మ, మాజీ జెడ్పిటిసి మెంబర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్యల స్వగ్రామం కావడం, అందునా శశిధర్‌రెడ్డి బొమ్మిరెడ్డి,శ్రావణ్‌లకు సమీపబంధువు కావడం విశేషం. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచలచౌదరి, ప్రధానకార్యదర్శి కేతా విజయభాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలుగుదేశంలో చేరిన రామస్వామిపల్లి నాయకులు

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మండలం రామస్వామిపల్లికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం వైసిపినివీడి మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. గ్రామ మాజీ సర్పంచ్ యర్రంరెడ్డి నాగమోహన్‌రెడ్డి, యువనాయకుడు మెంతెం విష్ణువర్ధన్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైసిపి కార్యకర్తలు కొప్పోలుసురేష్, అంబటి నాగేశ్వరరావు, కొప్పోలు యల్లారెడ్డి, షేక్ హుస్సేన్, పొడమేకల సుందరయ్య, అచ్చోలు పప్పిరెడ్డి, సానా బలరామిరెడ్డి, వర్ధిబోయిన సుబ్బారెడ్డి, సానా వెంకటరెడ్డి, కొప్పోలు శ్రీకాంత్, వెలుతుర్ల సుందరరామిరెడ్డి, కొప్పోలు పుల్లారెడ్డిలు ఆనం సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. రామనారాయణరెడ్డి వారందరికీ టిడిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, నాగమోహన్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉదయగిరి నియోజకవర్గం

## ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి నేడు వింజమూరు రాక

**వింజమూరు మేజర్ న్యూస్**, సోమవారం ఉదయగిరి నియోజకవర్గం నందు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వింజమూరుకు రానున్నారు వింజమూరులో ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తో కలిసి పర్యటించనున్నట్లు పార్టీ కార్యాలయం తెలియజేసింది పర్యటన వివరాలుఉదయం 11 గంటలకు రాజ్యసభ సభ్యులు తెలుగు దేశం జనసేన బీజేపీ పార్టీల ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఉమ్మడి %మీూూ% అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో మెట్టుకూరు చిరంజీవి రెడ్డి వారి అనుచరులతో వింజమూరు లోని తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ లో చేరనున్నారుసాయంత్రం 4 గంటలకు వింజమూరు టౌన్ నందు శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి దేవస్థానం నుండి రోడ్-షో ప్రారంభమై పాత బస్టాండ్ వద్ద పంచాయతీ ఆఫీసు సమీపంలో జంక్షన్ మీటింగ్.సాయంత్రం 6 గంటలకు ఉదయగిరి మండల కేంద్రం నందు గండిపాళెం రోడ్డు లోని చెంచలబాబు యాదవ్ గారి గెస్ట్ హౌస్ సమీపంలో నియోజకవర్గ స్థాయి ముస్లిం సోదరు సోదరీమణులతో ఆత్మీయ సమావేశం.సాయంత్రం 7:30 కు సీతారామపురం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ నందు జంక్షన్ మీటింగ్.పై కార్యక్రమాలలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర , తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ , మాజీ శాసనసభ్యులు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామి రెడ్డి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి, నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి , మాజీ జడ్పీ చైర్మన్ పొన్నుబోయిన చంచల బాబు యాదవ్ , రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శులు మేకపాటి శాంతకుమారి , రాష్ట్ర టీడీపీ కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి బొబ్బూరి వెంగళరావు పాల్గొంటారుకావున ఉదయగిరి నియోజకవర్గం ప్రజలు, తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా కోరారు

## రాజగోపాల్ రెడ్డి సమక్షంలో 100కుటుంబాలు వైసీపీలో చేరిక



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి పట్టణంలోని బోయ విధులు ఆదివారం సాయంత్రం ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో 100 కుటుంబాలు టిడిపి శ్రేణులువైఎస్సార్సీపీలో చేరారు. బోయ విధికి చెందిన చల్లా వెంకటసుబ్బయ్య నల్లబోతుల సుబ్బారావులఆధ్వర్యంలో 100 కుటుంబాలు వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు వారికి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పార్టీ కండువులు కప్పి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామన్నారు రోజురోజుకు పార్టీ పట్ల ప్రజాదరణ పెరిగిపోతుందని విజయానికి శుభపరిణామన్నారు ప్రస్తుత మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యంగా రూపుదిద్యాలన్నారు మహిళల కు సున్నా వడ్డీ లక్ష నుంచి మూడు లక్షలకు పెంచారని అమ్మ ఒడి 15 వేల నుంచి 17 వేల వరకు పెంపొందించారన్నారు పింఛన్లు 3500 పెంచిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు మే 13 జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ అభ్యర్థిగా విజయ్ సాయి రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు మూలే వినయ్ కుమార్ రెడ్డి ఉప సర్పంచ్ ముత్తుజా హుస్సేన్ చల్లా సునీల్ నల్లబోతుల మల్లికార్జున ఆక్కి భాస్కర్ రెడ్డి టింకర్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరి అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపించండి

## ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్



**జలదంకి, మేజర్ న్యూస్ :-** ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం మే13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశాన్ని గెలిపిస్తే ఉదయగిరిని సిరుల గిరిగా మారుస్తానని పల్లె ప్రాంత ప్రజలకు పిలుపునిస్తూ పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని జలదంకి మండలంలో విజయవంతంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ నిర్వహించారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా జమ్మలపాలెం, లింగరాజు అగ్రహారం, చోడవరం పంచాయతీ లలో పల్లె పల్లెకు కాకర్ల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.జమ్మలపాలెం లో పల్లె జనం కాకర్ల కోసం ఎర్రటి ఎండను సైతం లెక్కచేయక ఆయన వెంట నడిచారు. ప్రతి గ్రామంలో అపూర్వ స్వాగతం పలికారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పల్లె జనం పూల వర్షం కురిపిస్తూ బాణాసంచాలు కాలుస్తూ, బ్యాండ్ మేళాలతో స్వాగతాలు పలికారు. ఎర్రటి ఎండలో ప్రచారం చేస్తున్న దంపతులకు జననీరాజనాలు, మంత్రముగ్ధులను చేశాయి. ఎక్కడికి వెళ్ళినా ఒకటే మాట ఒకటే బాట అదే సైకిల్ గుర్తుకు ఓటు వేస్తాం తెలుగుదేశాన్ని గెలిపిస్తాం అనే నినాదాలె వినిపించాయి. ఇంటింటికి తిరిగి తెలుగుదేశాన్ని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల రణరంగంలో సైకిల్ గుర్తుపై మీ పవిత్రమైన ఓటు వేసి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన కాకర్ల సురేష్ అనే నన్ను నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పులుగుంట మధుమోహన్ రెడ్డి, వంటేరు జయచంద్ర రెడ్డి, పూనూరు భాస్కర్ రెడ్డి, దగుమాటి మాల్యాద్రి రెడ్డి, చిత్తాబత్తిన మస్తాన్ రెడ్డి, గువ్వల వెంకట రామిరెడ్డి, కొర్రపాటి రామారావు, మందపల్లి మాల్యాద్రి యాదవ్,జాజుల కోటయ్య, సింగమనేని మనోజ్, కాకు శ్రీకాంత్, ఎందేటిప్ర సాద్, పోలుబోయిన మాలకొండయ్య, మందపల్లి మహేంద్ర, చాపల మధు, పులుసు శివ, కావలి ప్రభాకర్, చిన్న, మధు, మనోహర్, మునగాల తిరుమల రెడ్డి, కూరపాటి మాలకొండారెడ్డి, ఉన్నం రవి, వద్దినేని మురళి నాయుడు, పచ్చ పెంచల్ నాయుడు, మందపల్లి మదన్, జాజుల శివరామయ్య,టీడీపీ నాయకులు, జనసేన, బీజేపీ, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగనన్న హామీ ఇస్తే అమలు చేస్తాడు అంతే. మేకపాటి రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు మాట ఇస్తే తూచా తప్పకుండా అమలు చేస్తార ని ఉదయగిరి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు ఆయన ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎన్నికల మేనిఫెస్టోను శనివారం విడుదల చేశారు ఈ మేనిఫెస్టో అన్ని వర్గాల వారికి ఆమోదయోగ్యంగా ఉందన్నారు పేదల జీవితాల్లో వెలుగును నింపి అభివృద్ధి సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో పొందుపరిచారు అన్నారు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు ప్రతి పథకాన్ని రెట్టింపు చేసి ప్రజలకు మరింత లబ్ధి చేకూర్తుందన్నారు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అమలు చేయలేని 600 అబద్ధాలతో మేనిఫెస్టోను విడుదల చేస్తారని అది చెత్త బుట్టకే పరిమితం అవుతుందన్నారు ఆయన మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని జగనన్న మేనిఫెస్టో రాష్ట్ర ప్రజల జీవన శైలిని మార్చేలా ఉందన్నారు చంద్రబాబును నమ్మి ప్రజలు మోసపోవద్దని సాధ్యం కానీ హామీలను ప్రజలపై రుద్దుతారన్నారు గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి మాట ఇస్తే మడమ తిప్పని వ్యక్తిగా జగన్మోహన్ రెడ్డి పేరు తెచ్చుకున్నారని రాష్ట్ర ప్రజల గుండెల్లో సముచిత స్థానం సంపాదించుకున్నారన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి నాయకులు మూలే వినయ్ రెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి దొంతి రెడ్డి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు అందాలంటే వైసీపీకి ఓటు వేయాలి. గానపంట ఓబుల్ రెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని గండిపాలెం ఆర్లపడియ కృష్ణంపల్లి కొండాయపాలెం పంచాయతీల్లో వైసిపి ఇంటింటి ప్రచారం జోరందుకుంది లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో గానపెంట శ్రీనివాసులు రెడ్డి మూలే వినయ్ కుమార్ రెడ్డి కొండ్రెడ్డి వీరారెడ్డి కొండ్రెడ్డి భాస్కర్ రెడ్డి అక్కి భాస్కర్ రెడ్డి ముట్టుకొందు తిరుపతి రెడ్డి వీర శేఖర్ రెడ్డి గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి పాముల రమణయ్య భాష రాపల్లి తిరుపతి పాల్గొన్నారు

## ఎన్నికలలో జగన్ కు గుణపాఠం చెప్పండి - కాకర్ల ప్రవీణ



**వరికుంటపాడు మేజర్ న్యూస్** మే 13వ జరగనున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి కి తగిన గుణపాఠం చెప్పాలని కాకర్ల ప్రవీణ కోరారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండలం పరిధిలోని జి కొండారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు వైస్ ఎంపీపీ టు దేవన బోయిన మధు ఆధ్వర్యంలో ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా కాకర్ల సురేష్ సతీమణి కాకర్ల ప్రవీణ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఒక్క అవకాశం ఇచ్చినందుకు ప్రపంచంలోనే రాజధాని లేని రాష్ట్రంగా తయారు చేశారని వండిపడ్డారు వైసిపి పాలనలో వ్యవస్థలు సర్వనాశనం చేయడమే కాక నా ఎస్సీలు నా బీసీలు నా ఎస్టీలు నా మైనారిటీలు అంటూ వారి పట్ల మాయ ప్రేమ చూపించి కార్పొరేషన్లు నిర్వీర్యం చేయడం దాడులు కుట్రలు కుతంత్రాలు హత్యలు చేయడంలో దళితులే బలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, జనసేన పార్టీ మండల అధ్యక్షులు పటాన్ రసూల్ ,యూనిట్ ఇంచార్జ్ పోక మహేష్ , లాబాను,ఆరోను,పుల్లయ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## దాసరి పల్లెలో తెలుగుదేశం ఇంటింటి ప్రచారం.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** ఉదయగిరి మండలం దాసరపల్లి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ ఇంటింటి ప్రచార కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మాజీ జెడ్పీ చైర్మన్ చంచల్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది దాసరపల్లి ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనార్టీలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే మైనార్టీల సంక్షేమం జరుగుతుందని కావున మైనార్టీల అందరూ తెలుగుదేశంపార్టీకి ఓటు వేసి గెలిపించాలనిప్రతి ఇంటికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్ ఇస్తారని ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాల దాటిన ప్రతి మహిళలకు నెలకు 1500 రూపాయలు నెలకుఇస్తామని తల్లికి వందనం పేరిట ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంత మందికి సంవత్సరానికి 15000 ఇస్తామనినెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మరియు ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాకర్ల సురేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాకర్ల సునీల్, కాకర్ల సురేఖ, మన్నేటి వెంకటరెడ్డి మండల కన్వీనర్బయన్న, రియాజ్, నవాజ్, అక్రం, హరీష్ యాదవ్ పాల్గొన్నారు.

## కాకర్ల సురేష్ కు ఒక్క అవకాశం ఇవ్వండి



**వింజమూరు మేజర్ న్యూస్**ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ కు ఒక అవకాశం ఇవ్వమని అదేవిధంగా అభివృద్ధికి చోటు ఇవ్వమని మండల తెలుగుదేశం కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో కాకర్ల సురేఖ ఇంటింట ప్రచారం గావించారు వింజమూరులో ఆదివారం టీచర్స్ కాలనీ చెర్లో తోట పోస్ట్ ఆఫీస్ విధి తదితర ప్రాంతాలలో ప్రచారం గావించారు ఈ కార్యక్రమంలో చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ చల్ల శ్రీనివాసులు యాదవ్ గూడా నర్సారెడ్డి కోడూరు నాగిరెడ్డి షేక్ మహబూబ్ బాషా పి మాల్యాద్రి వై శ్రీనివాసులు నాయుడు ఇతర తెలుగుదేశం నాయకులు బిజెపి కార్యకర్తలు అభిమానులు ఉన్నారు

# కావలి నియోజకవర్గం

## వైసీపీ పార్టీ నుండి భారీ చేరికలు.



**బోగోలు మేజర్ న్యూస్ :**బోగోలు మండలం ఉమామహేశ్వరపురం గ్రామం నుండి పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి నాయకుడు ఘట్టాల సుబ్బయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు వారికి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. బోగోలు మండలంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరే వైసీపీ ముఖ్య నాయకుల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతుంది. గతంలో ఎన్నడూ లేని భారీ మెజారిటీ సాధించడం ఖాయమని తెలుగుతమ్ముళ్లు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో బోగోలు మండల ప్రధాన కార్యదర్శి లేళ్లపల్లి సుధీర్, తిరుమలేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రోజు రోజుకు పెరుగుతున్న టిడిపి గ్రాఫ్.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం ఎస్ జివి కండ్రిక కు చెందిన స్వర్ణ రామయ్య, స్వర్ణ వెంకట్రావు తెలుగుదేశం పార్టీలో చేరారు. కోడూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వీరికి బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బోగోల మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, లక్కాకుల మాధవరావు పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు ని కలిసిన కాటంరెడ్డి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని ఏఎస్పేట మండలంకు చెందిన సీనియర్ నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డి ఏ ఎస్ పేట సర్పంచ్ షేక్ జిలాని భాష లో మర్యాదపూర్వకంగా కలిశారు ఆత్మకూరు లోని నెల్లూరు పాలెం వద్ద చేపట్టిన టిడిపి ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడుని కాటంరెడ్డి రవీంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి బొకేను అందజేశారు అలాగే ఏఎస్పేట సర్పంచ్ జిలాని భాష శాలువాను అందజేశారు

## మెనిఫెస్టోతో అన్ని వర్గాలకు లబ్ది : ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి

**: సీయం జగన్ తోనే సంక్షేమం కొనసాగింపు**

**: రాష్ట్రాన్ని అన్ని వర్గాల్లో నెం.1 స్థానంలో నిలుపుతారు**

**: చేజర్ల మండలంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం**



**చేజర్ల, మేజర్ న్యూస్:**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు మరింత లబ్ది చేకూరే విధంగా మెనిఫెస్టోను విడుదల చేశారని, దీని ద్వారా సంక్షేమం మరింతగా అభివృద్దిగా అందుతుందని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం చేజర్ల మండలం తిమ్మాయపాళెం, ఉలవపల్లి, పుట్టుపల్లి, ఓబులాయపల్లి, కొండలరాయుడుకండ్రిక, పాతపాడు గ్రామాల్లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలకు ఎన్నికల ప్రచారానికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఐదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు చేసిన మంచిని వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో కూడా మళ్లీ ఫ్యాన్ గుర్తుకు ఎంపీ, ఎమ్మెల్యే రెండు ఓట్లు వేసి తమను గెలిపించి వైఎస్సార్సీపీకి భారీ విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తూమాటి విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి సభ్యులు పీర్ల పార్థసారథి, జేసీస్ కన్వీనర్ పూనూరు బాలగంగాధర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ రెడ్డి, యువ నాయకులు వంశీకృష్ణారెడ్డి, మహమ్మద్ రఫీ, ఓబులయపల్లి వెంకటేశ్వర్లు, పాతపాడు చిరంజీవి రెడ్డి, వెంకట్ రెడ్డి, పఠాన్ హసన్ భాష, మునీర్, శ్రీనివాసులు నాయుడు, శేఖరయ్య, వెంకటేశ్వర్లు, కళ్యాణ్ మరియు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ఆశీర్వదించి.. ఆదరించండి..!

**ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి**



**మర్రిపాడు మేజర్ న్యూస్ :** ఆశీర్వదించి ఆదరిస్తే తప్పకుండా చెత్త సుధీర్ తో పనిచేసే చూపిస్తానని ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఐదు సంవత్సరాలు శాసనసభ్యులుగా పనిచేసి మర్రిపాడు మండలాన్ని ఎంతగానో అభివృద్ధి చేశానని ఆ అభివృద్ధిని మండల అభివృద్ధికి ఎంతగానో కృషి చేశా నీకు ప్రజలే ఆలోచించాలన్నారు. రచ్చబండ కార్యక్రమాల్లో మీ సొంత మండలం కు సంబంధించిన శాసనసభ్యులు ఎంత మాత్రం గత పదిహేళ్లుగా పనిచేశారు స్పష్టంగా అర్థం అవుతుందో గుర్తు చేసుకోవాలన్నారు. అందువలన స్వాతంత్రంగా అభివృద్ధి చేసిన వ్యక్తిగా మీ ముందుకు వచ్చి అభ్యర్థిస్తున్నానని తెలిపారు. .ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మ్యాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్య నాయుడు ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి మండల టిడిపి కన్వీనర్ హారికట్ల జనార్దన్ నాయుడు మాజీ మండల అధ్యక్షుడు పుట్టం బ్రహ్మానందరెడ్డి శాఖమూరి నారాయణ చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి పావులూరి సాయి,సుందర రామయ్య, ఈశ్వర్ రెడ్డి, పావులూరి వెంకటరమయ్య పావులూరి శ్రీనివాసులు,కొనంకి శ్రీనివాసులు నాయుడు మందాడి శ్రీ నివాసులు నాయుడు గుర్రం నాగేశ్వరావు, గ్రామంలోని నాయకులు ప్రజలు పాల్గొన్నారు.ఠ

## తెదేపా నేతలు ఇంటింటి ప్రచారం..



**సంగం(మేజర్ న్యూస్):**సంగం లోనీ తిరుమన తిప్ప బిసి కాలనీ లో టీడీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు విడుదల చేసిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు శ్రీనివాసులు యాదవ్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో టీడీపీ పార్టీ అత్యధిక మెజారిటీతో గెలుపొంది 130 సీట్ల తో కూటమిప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అన్నారు. .

## విద్యుత్ ప్రమాదంలో గడ్డివాము ట్రాక్టర్ దగ్ధం



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ట్రాక్టర్ లో గడ్డివామును తరలిస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగి తీవ్ర నష్టం వాటిల్లిన సంఘటన అనంతసాగరం మండలం ఆమాని చిరువెల్ల లో చోటుచేసుకుంది. చాపురాళ్లపల్లి కి చెందిన డ్రైవర్ మాల్యాద్రి వెంగంపల్లి నుంచి గడ్డివాము లోటుతో గ్రామానికి వెళ్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆమాని చిరువెల్ల గ్రామ సమీపాన విద్యుత్ తీగలు గడ్డివాముకు తగిలాయి. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో అప్రమత్తమైన డ్రైవర్ మాలాద్రి ట్రక్కులోని గడ్డివామును క్రిందికి ఎత్తివేసే ప్రయత్నం చేశాడు. గాయపడిన మాల్యాద్రిని 108 వాహనం ద్వారా చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## విక్రమ్ రెడ్డి వినూత్న ప్రచారం..



**సంగం(మేజర్ న్యూస్ ):**సంగం మండల కేంద్రంలో వైసీపీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మార్నింగ్ వాక్ చేశారు. తొలుత బస్ స్టాండ్ సెంటర్ నుండి బ్యారేజి, ఎస్సీ కాలనీ వైపు నడుచుకుంటూ వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ ప్రజల తో సరదాగా మాట్లాడారు. అనంతరం సంగం బస్ స్టాండ్ సెంటర్లో టీ దుకాణం వద్ద కూర్చుని టీ తాగి ప్రజలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమం లో వైసీపీ మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, వైసీపీ నాయకులు రఘునాథ్ రెడ్డి,శివాలయం చైర్మన్ రవీంద్ర బాబు,ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దుగ్గి అనిల్ కుమార్,యువజన విభాగం నాయకులు జనార్దన్ రెడ్డి,సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, చంద్రా రెడ్డి,మధన్ మోహన్ రెడ్డి,రామారావు, రాంబాబు,డాక్టర్ ప్రణీత్,శ్రీకొలను వైసీపీ నాయకులు కోటి రెడ్డి ,జహంగీర్, వేణు, పోలిశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలను తనిఖీ చేసిన ఎక్సైజ్ శాఖ



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** అనంతసాగర మండలం లోని ప్రభుత్వ మద్యం దుకాణాలను జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి కే మల్లేశ్వర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ రేఖ తన సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. రేవూరులోని మద్యం దుకాణాన్ని పరిశీలించిన అధికారి ఉద్యోగులకు పలు సూచనలు, హెచ్చరికలు చేశారు. స్టాక్ రిజిస్టార్లను పరిశీలించారు. ఎన్నికల నిబంధన నియమావళికి లోబడి మద్యం విక్రయాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపర క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

**CHANGE OF NAME**

I, MANCHIKANTI ENDIRA (Old Name) resident of D. No. 2-23, Tempul Street, Pamuru, Prakasam District, (A. P) do hereby change my name as **MANCHIKANTI INDRAVATHI** (New Name) W/o MANCHIKANTI VENKATESWARLU.

**CHANGE OF NAME**

I, KISHORE DIKSHIT JAIN S/o KISHORE JAIN (Old Name) Bearing Passport No. K7665458 resident of D. No. 14-5-36,Sundaragiri vari street, Mandapala Street, Nellore, SPSR Nellore District, (A. P) do hereby change my name as **DIKSHIT JAIN S/o KISHORE KUMAR JAIN** (New Name)

**CHANGE OF NAME**

I, KISHORE JAIN S/o SHANTILAL (Old Name) resident of D. No. 14-5-36,Sundaragiri vari street, Mandapala Street, Nellore, SPSR Nellore District, (A. P) do hereby change my name as **KISHORE KUMAR JAIN S/o SHANTILAL** (New Name)

**CHANGE OF NAME**

I, PACHIPULUSU RAJA (Old Name)Bearing Passport No. L2253744 resident of D. No. 9-27-55, Kalugolamma Peta, Kavali,SPSR Nellore District, (A. P) do hereby change my name as **PACHIPULUSU RAJABABU S/o PACHIPULUSU VENKATA SUBBAIAH** (New Name).

**CHANGE OF NAME**

I, KISHORE JAIN SANTHILAL JAIN (Old Name) resident of D. No. 14-5-36,Sundaragiri vari street, Mandapala Street, Nellore, SPSR Nellore District, (A. P) do hereby change my name as **KISHORE KUMAR JAIN S/o SHANTILAL** (New Name)

**CHANGE OF NAME**

I, KISHORESANAM JAIN S/o KISHORE JAIN SANTHILAL JAIN (Old Name) Bearing Passport No. L4700107 resident of D. No. 14-5-36,Sundaragiri vari street, Mandapala Street, Nellore, SPSR Nellore District, (A. P) do hereby change my name as **SANAM JAIN S/o KISHORE KUMAR JAIN** (New Name).

# సర్వేపల్లి నియోజకవర్గం

## వైకాపా ఎన్నికల మేనిఫెస్టో పవిత్రమైనది. ఎన్నికల ప్రచారంలో వైకాపా.



**ముత్తుకూరు ఏప్రిల్ 28( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి అమలు చేయనున్న ఎన్నికల హామీలు విడుదల చేశారని వైకాపా ఎన్నికల మేనిఫెస్టో పవిత్ర గ్రంథం లాంటిదని మండల ఎంపిపి గండవరం సుగుణ అన్నారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రంలోని ఓం నగర్ నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించింది. సర్వేపల్లి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ఎంపీపీకోరారు. ఎన్నికల హామీలను ప్రతి ఓటర్లకు తెలియజేశారు. ఈ ప్రచారానికి విశేషంగా స్పందన లభించింది. ఫ్యాన్ గుర్తుకే గుర్తుకే ఓటు వేస్తామంటూ జనం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి 25 కుటుంబాలు చేరిక.



**ముత్తుకూరు ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్)** కృష్ణపట్నం గ్రామపంచాయతీలో ఆదివారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి 25 కుటుంబాలు చేరడం జరిగింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఈ చేరిక జరిగింది. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు నేతృత్వం వహించినారు. స్థానికులు కరణం వెంకటాద్రి ,చింతాలరమణయ్య ,కందస్వామి సహకారం అందించారు. పార్టీలో చేరిన వారందరికీ మంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కరణాల వీధిలో మంచి మెజార్టీ తీసుకొస్తామని మంత్రికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేలటూరు పాలెం లో వైకాపా ఎన్నికల ప్రచారం.



**ముత్తుకూరు ఏప్రిల్ 28( మేజర్ న్యూస్)** నేలటూరు పాలెంలో ఆదివారం సాయంత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించింది. స్థానిక సర్పంచ్ భక్తాని కనకయ్య ఆధ్వర్యంలో ఈ ప్రచారం సాగింది. సర్వేపల్లి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకాణి గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలంటూ గ్రామస్తులను సర్పంచ్ కోరారు. సర్పంచ్ తో పాటు పార్టీ నాయకులు రామ్మోహన్ రెడ్డి, కోటారెడ్డి, గిరిధర్ రెడ్డి , మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# సైకిల్ కి ఓటు వేద్దాం..... సూపర్ సిక్స్ పథకాలు పొందుతాం.

## నేలటూరు దళితవాడలో టిడిపి ఎన్నికల ప్రచారం.



**ముత్తుకూరు ,ఏప్రిల్ 28 (మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీకే ఓటేస్తాం సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటాం అంటూ నేలటూరు గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. . పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి , పార్టీ సీనియర్ నాయకులు యానాటి శ్రీనివాసులురెడ్డి, వావిళ్ళ జనార్ధన్ , బిజెపి అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి స్థానిక నాయకులు సన్నారెడ్డి విజిల్ రెడ్డి ,యువ నాయకులు యానాటి శశిధర్ రెడ్డి,సన్నారెడ్డి సాయి రెడ్డి , స్థానిక దళిత నాయకులు, మండల ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ పెడకాల మోహన్ రావు , తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి నక్కా మోహన్ రావు, కల్తూరిరవి , పెడకాల సుబ్బయ్య ,దాసరి చిన్న పెంచలయ్య , గాలిఆదిశేషయ్య ,కొంతమంది ఆధ్వర్యంలో ఈ ప్రచారం సాగింది. ఈ సందర్భంగా సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి సర్వేపల్లి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను నాయకులుకోరారు. అదేవిధంగా సూపర్ సిక్స్ హామీ పత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చే పార్టీ టిడిపి పార్టీ అని నాయకులు ఓటర్లకు తెలియజేశారు. ఈ ప్రచారానికి భారీ సంఖ్యలో గ్రామస్తులు హాజరు కావడం విశేషంగా చెప్పుకోవాలి. ఈకార్యక్రమంలో టిడిపి ,భాజపా కార్యకర్తలు దార రామకృష్ణ ,పెడకాలవెంకటయ్య ,శరత్ ,సుధాకర్ ,దాసరి రామయ్య ,తదితరులు పాల్గొన్నారు.

# అసహ్యాన్ని జయించిన వ్యక్తి చంద్రబాబు: కాకాని విమర్శ

**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండలం వరకవిపూడి పంచాయతీ పరిధిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, సోమిరెడ్డి లపై విమర్శలు వర్షం కురిపించారు. చంద్రబాబు నాయుడు కఠోర తపస్సు చేసి అసహ్యాన్ని జయించాడని ఎవరు ఎన్ని అన్నా చంద్రబాబు పట్టించుకోడని విమర్శించారు. మోసపూరితమైన హామీలు ఇచ్చి సీఎం పదవి దక్కించుకోవాలని చూస్తున్న చంద్రబాబుకి ప్రజలు తగిన గుణపాఠం చెప్తారన్నారు. అమలు చేయదగిన హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చగలిగిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమంలో వరకవిపూడి సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షులు ఉప్పల శంకర్ గౌడ్, ఎంపీపీ ఉప్పల స్వర్ణలత, స్టేట్ డైరీ డెవలప్మెంట్ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి, వైసీపీ నాయకులు కాల్తిరెడ్డి సుబ్బారావు, పద్మనాభరెడ్డి, మన్నెం సుబ్రమణ్యం గౌడ్,జడ్పిటిసి శేషమ్మ, సంధ్యారాణి,ఇతర నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాలన ఇంటి వద్దకే వస్తోంది-జడ్పిటిసి రాపూరు



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** గతంలో లాగా కాకుండా, పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరగకుండా పాలన ప్రజల వద్దకే వచ్చేలా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందని మండల జడ్పిటిసి సభ్యులు, వైయస్సార్సీపి మండల కన్వీనర్ రాపూరు వెంకటసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం అనంతసాగరం మండలంలోని ముస్తాపురం గ్రామంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి, మరలా అవి పునరావృతం కావాలంటే వైసిపి ప్రభుత్వం వచ్చేలా చూడాలని అన్నారు. పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు వైసిపి అభ్యర్థి మేకపాటి విక్రం రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నృత్యం మన భారతీయ సంప్రదాయం : మురళీమోహన్ రాజు



**నెల్లూరు (మేజర్ న్యూస్)**పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు గండికోట చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం నెల్లూరు లోని శ్రీ రేబాల లక్ష్మీ నరసారెడ్డి స్మారక భవనం (టౌనహాలు) నందు "అంతర్జాతీయ నృత్య దినోత్సవం ఘనంగా జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ముఖ్యతిథులు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ థియేటర్ సంస్థ వారు అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని 1982లో ప్రకటించారు. పిల్లలు చదువుతోపాటు కళల పట్ల అభిరుచిని పెంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మెట్టు రామచంద్ర ప్రసాద్, డాక్టర్ శ్యా%శీ%ధన్, బి.మురళీకృష్ణ, జి.మురళీకృష్ణ, ఎస్.వి.రమేష్ బాబు, అందే శ్రీనివాసులు, షేక్ రియాజ్, పి.వి.రెడ్డి, డాక్టర్ చీదరాల చెన్నయ్య, తిరుమలశెట్టి లక్ష్మీ నారాయణ, ఎన్.బలరామయ్య నాయుడు, మురళీమోహన్ రాజు, టి.వెంకటేశ్వర్లు, వై.చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ మోపూర్ నుంచి 40 కుటుంబాలు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరిక



**– నెల్లూరు, రూరల్ (మేజర్ న్యూస్)** నెల్లూరు రూరల్ మండలం సౌత్ మోపూరు గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా మారింది. దాదాపుగా ఆ గ్రామంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా రూరల్ అభివృద్ధిని ఆకాంక్షించి చేరుతున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికలవేళ సౌత్ మోపూర్ గ్రామం నుండి 40 కుటుంబాల వారు ఆదివారం రూరల్ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఆ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ యాదవ్, కిరణ్ రెడ్డి మన్నారం పెంచలయ్య తదితరుల ఆధ్వర్యంలో పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి బ్రదర్స్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి తదితరుల సహకారంతో 40 కుటుంబాల వారు స్వచ్ఛందంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరిన సౌత్ మోపూరు గ్రామస్తులను మనస్ఫూర్తిగా అభినందిస్తూ వారందరికీ పార్టీ కండవ కప్పు సాదరంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్నానని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. పార్టీలో చేరిన వారందరికీ సంపూర్ణ సహాయ సహకారాలు అందించి అండగా ఉండి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో వారందరికీ సముచితమైన స్థానం కల్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాలెం సుధీర్ కుమార్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి సౌత్ మోపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముస్లీంమైనార్టీలకు చంద్రబాబు వరాలజల్లు





- నెల్లూరులోని కోటమిట్టషాదీమంజీల్‌లో ముస్లీంమైనార్టీలతో బాబు ఆత్మీయసమావేశం.
- చంద్రబాబుకు పలికిన టీడీపీ శ్రేణులు.
- ముస్లీంమైనార్టీల ఆత్మీయ సమావేశాన్ని ఉద్దేశించి ఆశక్తికరంగా ప్రసంగించిన చంద్రబాబునాయుడు.
- వైసీపీ ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజం.
- ముస్లీంమైనార్టీల అభ్యున్నతిని వైసీపీ ప్రభుత్వం కాలరాసింది.
- రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసమే కూటమిగా పోటీ.
- వైసీపీ ఓ ఎంపీని గెలిపిస్తే కేంద్రంలో ఎవరికి మద్దతు ఇస్తారో చెప్పాలి.
- ముస్లీంమైనార్టీలకు అన్నీ విధాలా అభివృద్ధి చేసింది ఎన్డీఏతో కలిసిన టీడీపీ ప్రభుత్వంలోనే.
- ఆత్మీయసమావేశ వేదికపై నూతనోత్సాహంలో తెలుగుతమ్ముళ్లు.
- ప్రజల ప్రశ్నాలకు సమాధానాలిచ్చిన నారా చంద్రబాబునాయుడు.
- బాబు సీఎం... బాబు సీఎం హెూరెత్తిన నినాదాలు.
- ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన చంద్రబాబు.
- వేదికపై చంద్రబాబును ఘనంగా సత్కరించి...దువా చేసిన టీడీపీ నేతలు, ముస్లిం మైనార్టీలు.
- నారాయణ, కోటంరెడ్డి, వేమిరెడ్డిలను గెలిపించాలని పిలుపునిచ్చిన చంద్రబాబు.
- కిటకిటలాడిన షాదీమంజిల్ ప్రాంగణం

**నెల్లూరు (మేజర్ న్యూస్ )**ముస్లీంమైనార్టీల అభ్యున్నతి, సంక్షేమానికి ఎన్డీఏతో కలిసిన టీడీపీ ప్రభుత్వంలో విశేషంగా కృషి చేసి ఫలితాలు అందించామని టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తెలియజేశారు. నెల్లూరు నగరం కోటమిట్ట షాదీమంజిల్‌లో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సదస్సుకు విచ్చేసిన ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అపురూపస్వాగతం లభించింది. నెల్లూరు టీడీపీ అగ్రనేతలు ఓ రేంజ్‌లో అదుర్స్ అనిపించారు. చంద్రబాబుకి టీడీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. నగరంలోని కుక్కలగుంట మహాలక్ష్మి ఆలయం నుంచి షాదీమంజీల్ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. దీంతో ఆయా ప్రాంతాలు పసుపుమయమయ్యాయి. అశేషజనవాహిణి నడుమ చంద్రబాబు టీడీపీ శ్రేణులతో కలిసి ర్యాలీగా షాదీమంజీల్‌కి చేరుకున్నారు. షాదీమంజిల్‌లో చంద్రబాబుకు డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. జై బాబు జైజైబాబు, బాబు సీఎం బాబు సీఎం అంటూ అభిమానుల నినాదాలతో సమావేశప్రాంగణం హెూరెత్తింది. చంద్రబాబుతో సెల్ఫీలు తీసుకునేందుకు మహిళలు, యువత పోటీపడ్డారు. సభావేదికపై దివంగత నేత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా ఆయన నివాళులర్పించారు.

**చంద్రబాబు వరాలజల్లు.....**

తెలుగుదేశంపార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాల గురించి తెలియజేస్తూ రాష్ట్ర ప్రజలకు వరాలజల్లు కురిపించారు. ఆడబిడ్డకు నెలకు రూ.1500 అందజేస్తామని, తల్లికి వందనం కింద చదువుకునే ప్రతి బిడ్డకు రూ.15000 ఇస్తామని, ప్రతి బిడ్డను చదివించే బాధ్యత టీడీపీ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అప్పట్లో సెల్‌ఫోన్ అంటే నన్ను ఎగతాళి చేశారని, కానీ నేడు అదే టెక్నాలజీని ప్రజలంతా వినియోగిస్తున్నారన్నారు. టీడీపీ అంటే ఓ విజన్ అని తెలిపారు. మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఇచ్చే బాధ్యత నాదేనని, ఆర్టీసీలో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు. నేను మంచి డ్రైవర్‌ని మీ జీవితాల్లో వెలుగులు తీసుకొస్తానని, పరిపాలన తెలిసిన డ్రైవర్‌నని, నా డ్రైవింగ్ కూడా మాములుగా ఉండదన్నారు. టీడీపీ ప్రభుత్వంలో సందప సృష్టించానని... ఆదాయం పెంచానన్నారు. కానీ ఐదేళ్లు నియంతృత్వ పాలన చేసిన సైకో జగన్ ప్రజలను ఇబ్బందులు పెట్టారని మండిపడ్డారు. 14 ఏళ్ల పరిపాలన చేశానని, అధికారం నాకు కొత్తేమే కాదని..., అయితే టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్తంగా ప్రజల కోసమే కూటమిగా ముందుకెళుతున్నామని చెప్పారు. కూటమిగా ఎందుకు పోటీ చేయాల్సి వస్తుందో చెప్పారు. రాష్ట్రం బాగుండాలంటే కేంద్రం నుంచి నిధులు రావాలని, కూటమి వల్ల ఎవరికి ఎలాంటి నష్టం జరగదని ఆ బాధ్యత నేనే తీసుకుంటానని హామీ ఇచ్చారు. తెలుగుగడ్డపై ఉండే ప్రతి కుటుంబం నా సొంత కుటుంబమన్నారు. నా జీవితం పేద వారికి అంకితమని చెప్పారు. మహాశక్తి కింద నాలుగు కార్యక్రమాలు తీసుకొచ్చామని, డ్వాక్రా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తామని మాటిచ్చారు ఆదాయం లేకుండా రాష్ట్రాన్ని దివాలా తీసింది జగన్‌మోహన్‌రెడ్డిని ఎద్దేవా చేశారు. ఐదేళ్ల ముందు నేను ఇచ్చిన డబ్బులు పంచేసి... ఇప్పుడు డబ్బులు లేక రాష్ట్రాన్ని వదిలేశాడని, తినేందుకు చేప ఇవ్వడమే కాదు... చేపలు పట్టడం కూడా నేర్పించాలని చంద్రబాబు రాజకీయచాతుర్యంగా మాట్లాడారు. హజ్ యాత్రకు వెళ్లేందుకు టీడీపీ ప్రభుత్వంలోనే సహకారం అందించామని, అదేవిధంగా టీడీపీ అధికారంలోకి వచ్చాక హజ్‌యాత్రకు వెళ్లేవారికి ఒక లక్ష రూపాయలు ఇస్తామన్నారు. భావితరాల భవిష్యత్ కోసం నేను పని చేస్తున్నానని, భారతదేశంలో సంపద కొంతమందికే పరిమితమవుతుందని, ఆ సంపద అందరికి పంచగలిగితే ప్రయోజనం ఉంటుందని తెలిపారు. అడగకుండానే దుల్హాన్ ఇచ్చింది టీడీపీ ప్రభుత్వమేనన్నారు. కానీ ముస్లీంమైనార్టీలకు వైసీపీ ప్రభుత్వం చాలా అన్యాయం జరిగిందని ఆగ్రహించారు. టీడీపీ అధికారంలోకి రాగానే మిగిలి 10 శాతం పనులు పూర్తి చేసి ముస్లీం విద్యార్థుల కోసం కొత్తూరుఅంబాపురంలో గురుకుల పాఠశాలను ప్రారంభిస్తామని, జర్నలిస్టులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్లు కూడా కట్టిస్తామని మాటిచ్చారు.

**టీడీపీ అభ్యర్థులను గెలిపించండి.....**

రాష్ట్రంలో ఈ దఫా ప్రతిష్టాత్మకంగా జరగనున్న ఎన్నికల్లో ప్రజలంతా న్యాయం, అభివృద్ధి ఆకాంక్షించే టీడీపీ వైపే నిలవాలని కోరారు. నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న డాక్టర్ పొంగూరు నారాయణను, నెల్లూరురూరల్ నుంచి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని, పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

**ప్రజల ప్రశ్నలు.....చంద్రబాబు సమాధానాలు.....**

**రియాజ్:- సార్...** 2019లో అబ్దుల్ అజీజ్ ద్వారా స్వర్ణకారులను ఆదుకోవాలని కోరుతూ మీ వద్దకు వచ్చాం... మీరు ఓపికగా మా సమస్యను విని మమ్మల్ని ఆదుకుంటామని మాటిచ్చారు. మా సంక్షేమానికి రూ.10 కోట్ల వరకు నిధులు మంజూరు చేస్తామని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మా సమస్యను పరిష్కరించాలని కోరుకుంటున్నాం సార్...

చంద్రబాబు:- స్వర్ణకారుల అభ్యున్నతికి ఎంతగానో టీడీపీ ప్రభుత్వంలో కృషి చేశాం. వారి అభ్యున్నతి కోసం విశేషంగా పని చేశాం. గతంలో ఇచ్చిన హామీ మేరకు స్వర్ణకారుల సంక్షేమానికి రూ.10 కోట్లకు పైగానే నిధులను మంజూరు **చేస్తాం... అన్నీ విధాలా ఆదుకుంటాం.**

ఓ మహిళ:- సార్... టీడీపీ ప్రభుత్వంలో ముస్లీంలకు ఇచ్చిన దుల్హాన్ పథకం ఎంతో ఉపయోగపడింది. చాలా మంది లబ్ధి పొందారు. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం దుల్హాన్ పథకంలో నిబంధనల పేరుతో మైనార్టీలను మోసం చేస్తున్నారు. మీరు అధికారంలోకి వచ్చాక అందరికీ దుల్హాన్ పథకాన్ని నిబంధనలు లేకుండా అందించాలని కోరుతున్నాం సార్. చంద్రబాబు:- పేద ఆడబిడ్డలు సంక్షేమం కోసం వారు సంతోషంగా ఉండాలని ఆనాడు టీడీపీ ప్రభుత్వంలో దుల్హాన్ పథకాన్ని అమలు చేశాం. ఖచ్చితంగా టీడీపీ అధికారంలోకి వచ్చాక ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి ఒక్క ముస్లీం ఆడబిడ్డకు దుల్హాన్ పథకం నిధులు అందేలా చర్యలు తీసుకుంటాం.

ఆయేషా:- సార్ ఇంటర్ చదివాను. అనంతరం ఆర్థిక ఇబ్బందుల వల్ల చదువుకోలేకపోయాను. స్వయంఉపాధి ద్వారా కుటుంబానికి ఆసరాగా ఉండాలని ఆశిస్తున్నాను. టీడీపీ ప్రభుత్వం వచ్చాక మాలాంటి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతున్నాం.

**చంద్రబాబు:-** ఎవరికైనా చదువు చాలా ముఖ్యం. ఆడబిడ్డలు ఇంకా బాగా చదువుకోవాలి. నైపుణ్యాల పెంపుదల చేసి ఉపాధి కల్పిస్తాం... ఒకటి ఉద్యోగమైనా చేయాలని లేదా మరో పది మందికైనా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. నెల్లూరులో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వసతులు ఉన్నాయి. ఆ దిశగా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తాం. అదేవిధంగా చదువుకోవాలని ఆశక్తి ఉండే మైనార్టీలకు ఎన్ని కాలేజీలైనా ఏర్పాటు చేసి వారు చదువుకునేందుకు అవకాశం కల్పిస్తాం.

**వాలంటీర్ మెహతాజ్:-** సార్ వైసీపీ ప్రభుత్వంలో ఐదు వేల రూపాయల వేతనానికి వాలంటీర్‌గా పని చేశా... టీడీపీ ప్రభుత్వం వచ్చాక పది వేల రూపాయలు ఇస్తామన్నారు. విజనరీగా ఆలోచించే మీ ప్రభుత్వంలో పని చేయాలని ఉంది సార్

**చంద్రబాబు:-** వైసీపీ ప్రభుత్వంలో వాలంటీర్ల చేత వెట్టిచాకిరి చేయిస్తూ వారికి కేవలం ఐదు వేల రూపాయలు మాత్రమే ఇచ్చారు. వారు చేసే కష్టానికి అది సరైన గౌరవ వేతనం కాదు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక వాలంటీర్ వ్యవస్థ కొనసాగించడంతో పాటు వారికి పది వేల రూపాయల గౌరవ వేతనం ఇస్తాం. అంతేకాకుండా వారు ఇంకా ఉన్నత విద్య అభ్యసించాలంటే సహకరిస్తాం.

**షాజీయా:- సార్...** నేను పీజీ ఎమ్మెస్సీ కంప్యూటర్స్ చదువుతున్నాను... మీరు ప్రవేశపెట్టిన కలలకు రెక్కలు అనే అద్భుతమైన పథకం ద్వారా నేను ఎడిటింగ్ నేర్చుకుంటున్నాను... మొదటగా నేను ఓటు నమోదు చేసుకున్న మీకే నా మొదటి ఓటు... మిమ్మల్ని సీఎంగా చూడాలన్నదే నా లక్ష్యం సార్.. కలలకు రెక్కలు సర్టిఫికేట్ మీద మీ సంతకం కావాలి సార్. చంద్రబాబుః- యువత భవిష్యత్తే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వం ముందుకెళుతుంది. అందులో భాగంగా కలలకు రెక్కలు అనే అద్భుత పథకం ఆశక్తి ఉన్న నైపుణ్యాన్ని పెంపుదల చేస్తున్నాం. ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. స్వయంఉపాధిగా బతికేందుకు విరివిగా వడ్డీలేని రుణాలు మంజూరు చేసి వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తుంది టీడీపీ ప్రభుత్వామేనన్నారు.

## కేంద్ర ఎన్నికల పరిశీలకుల సమక్షంలో రెండో విడత మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ ర్యాండమైజేషన్



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ )**2024 సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా జిల్లాలో పోలింగ్ విధులకు పోలింగ్ సిబ్బందిని ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఆదివారం ఉదయం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ వీసీ హాల్లో రెండో విడత మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ ర్యాండమైజేషన్ ను జనరల్ అబ్జర్వర్స్ నితిన్ సింగ్ బదారియ, రామ్ కుమార్ గౌతమ్ సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ విధుల్లో పాల్గొనే ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికారుల కేటాయింపు, రిజర్వ్ సిబ్బందిని ఆన్లైన్ ద్వారా ర్యాండమైజేషన్ చేసి కేటాయించారు. వీరంతా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధులు నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, డిఆర్ఓ లవన్న, సిపిఓ సాల్మన్ రాజు, ఎన్ఐసి డిఐఓ సురేష్ కుమార్, కలెక్టరేట్ అధికారులు సుబ్రహ్మణ్యం, మధుసూదన శర్మ పాల్గొన్నారు.

## ప్రమాదంలో ప్రజాస్వామ్యం .......పరకాల ప్రభాకర్




**నెల్లూరు (మేజర్ న్యూస్)**భారతదేశం శతబ్ద కాలం పాటు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్యం ప్రస్తుతం ప్రమాదంలో పడిందని ప్రముఖ రాజకీయ, ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పరకాల ప్రభాకర్ గారు ఆవేదన వ్యక్తం చేశారు. "భారతదేశం ం-నేటి సవాళ్లు" అనే అంశంపై నేడు నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆయన ప్రసంగిస్తూ గత పదేళ్లలో నిరుద్యోగం తీవ్ర స్థాయికి చేరిందని, విద్యావంతులైన యువకుల్లో ఇది 40 శాతం దాటిందన్నారు. ప్రపంచంలోనే ఇది అత్యధికం. దీనివల్ల వినియోగం మరియు పొదుపు బాగా పడిపోయాయని, దేశీయ పెట్టుబడుల కూడా ఎన్నో ప్రోత్సాహకాలు అందించినా 30% దాటడం లేదని చెప్పుకొచ్చారు.విచిత్రంగా ఎక్కడా లేనట్లు ధనికవర్గం ఇండియా పౌరసత్వం వదులుకొని విదేశాలకు వెళ్లడం ఆశ్చర్యం కలిగిస్తుందన్నారు. డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు అధ్యక్షత వహించారుఈ సభలో ట్రస్ట్ చైర్మన్ రాజగోపాల్, మాజీ ఎమ్మెల్సీ విడుపు బాలసుబ్రమణ్యం మరియు ఆల్ ఇండియా లాయర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అంకయ్య పాల్గొన్నారు. డాక్టర్లు, లాయర్లు,అధ్యాపకులు పెద్దఎత్తున ఈ సభలో పాల్గొన్నారు.

## జగన్ పాలన పై దుష్ప్రచారం-ప్రొఫెసర్ రవిశంకర్ చందు



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన పై పనికట్టుకొని ప్రవాసాంధ్రులు దుష్ప్రచారం చేస్తున్నారని ప్రొఫెసర్ రవిశంకర్ చందు పేర్కొన్నారు..ఆదివారం నగరంలోని మాగుంట లేఔట్ లో గల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రవాస ఆంధ్రులు చంద్రబాబును గెలిపించాలని స్వార్ధపూరిత ఆలోచనతో విద్యారంగంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు..ఆంధ్రప్రదేశ్ మీద ప్రేమ ఉంటే రెండు సంవత్సరాలు ముందు వచ్చి సూచనలు ఇస్తే బాగుండేది అన్నారు....పాఠశాలల్లో విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో, విలువలతో కూడిన విద్య అందజేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు...